తొర్రూరు: గుర్తూరు వద్ద నర్సంపేట రహదారి పైనుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న వరద

ఇనుగుర్తి: లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలోకి చేరిన వరద

కేసముద్రం: బస్సుల కోసం క్యూలో వేచిచూస్తున్న ప్రయాణికులు

మానుకోట రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు అల్పాహారం అందిస్తున్న కిరాణా వర్తక సంఘం బాధ్యులు

బయ్యారం: సర్సాతండా వద్ద నీటి మునిగిన మిచ్చి పంట

వరద బీభత్సం

వర్షాలపై సీఎం, మంత్రులకు సోయి లేదు

- అకాల వర్షంతో జిల్లాకు తీవ్ర నష్టం
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 1: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నా సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు ఏ మాత్రం సోయి లేకుండా పోయిందని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు విద్యా శాఖ, గిరిజన, హోంశాఖలకు మంత్రులే లేరన్నారు. భారీ వర్షాల వల్ల మానుకోట జిల్లా అతలాకుతలం అయిందని, వెంటనే లోతట్టు ప్రాంత ప్రజలకు ప్రభుత్వం సహాయం అందించాలన్నారు. కేసీఆర్ కొట్లాడి తెలంగాణ తెస్తేనే సీఎం, మంత్రులు అయ్యారని, ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం విక్రమార్క మరిచిపోయారన్నారు. కేసీఆర్ గురించి మాట్లాడే నైతిక హక్కు సీఎం, మంత్రులకు లేదన్నారు. రాష్ట్రంలో ఏ పని చేయాలన్నా ఢిల్లీ పర్మిషన్ కావాల్సి వస్తున్నదని, కాంగ్రెస్ నేతలను చూసి కాకుండా మ్యానిఫెస్టోను చూసి ప్రజలు ఓట్లు వేశారని పేర్కొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలి : కలెక్టర్

మహబూబాబాద్ రూరల్: భారీ వర్షాల వల్ల జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. ఆదివారం జమాండ్లపల్లి, ఈదులపూసపల్లి, కురవి రోడ్డులో వరద ప్రాంతాలను పరిశీలించారు. చెరువులు, కుంటలు, వాగులు, ప్రమాదస్థాయిలో ఉన్నందున ప్రజలకు సహాయక చర్యలు అందించాలన్నారు. ఇప్పటికే కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా కలెక్టరేట్ సోమవారం నిర్వహించనున్న ప్రజావాణిని రద్దు చేసినట్లు తెలిపారు. వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలకు నేడు సెలవు ప్రకటించామని, అధికారులంరూ సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు.

లోతట్టు ప్రాంతవాసులు జాగ్రత్తగా ఉండాలి

వరద తీవ్రతను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మహబూబాబాద్ రూరల్ : జిల్లాలోని పలు కాలనీల్లోని లోతట్టు ప్రాంతవాసులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. ఆదివారం ఉదయం పట్టణ శివారు శనిగపురంలో వరదతో నిండిన కాలనీని పరిశీలించారు. మూడు రోజులపాటు వర్షాలు ఉంటాయని, బస్సులు, ట్రైన్లు సైతం నడవడం లేదని, ప్రజలు ఇంటి వద్ద జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపీ, ఎమ్మెల్యే

మహబూబాబాద్ రూరల్ : భారీ వర్షాల వల్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీ మాలోత్ కవిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా గూడూరు, బయ్యారం, నెల్లికుదురు మండలాల్లో భారీ వర్షం కురిసిందని, ఈ ప్రాంత వాసులు జాగ్రత్తగా ఉండాలన్నారు. లోతట్టు కాలనీవాసులు అత్యవసరమైతే బయటకు రావాలని పేర్కొన్నారు. వాన పడుతున్నప్పుడు కరెంట్ స్తంభాలు, తీగలకు, స్విచ్‌బోర్డులకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. అదేవిధంగా మానుకోట నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీ పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. లోతట్టు ప్రాంతాలవారికి అందించిన సహాయక చర్యల గురించి అధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఇనుగుర్తి: చిన్న నాగారం వద్ద వరదలో చిక్కుకున్న వాహనం

బయ్యారం: శివారులో ఉధృతంగా ప్రవహిస్తున్న పాకాల ఏరు

మహబూబాబాద్ రూరల్/ కురవి/గంగారం/ గార్ల/ డోర్నకల్/ నర్సింహులపేట/ నెల్లికుదురు/ దంతాలపల్లి/ ఇనుగుర్తి/ బయ్యారం/ గూడూరు/ కేసముద్రం/ పెద్దవంగర/ కొత్తగూడ/ చిన్నగూడూరు/తొర్రూరు, సెప్టెంబర్ 1: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల జిల్లాలో జోరు వాన కురుస్తున్నది. రెండు రోజులుగా అన్ని మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కురిసిన వర్షానికి జిల్లా అతలాకుతలం అయింది. ఎడతెరిపి లేని వాన పడడంతో చెరువులు, కుంటలు నిండి గండి పడ్డాయి. వాగులు, వంకల్లోకి వరద చేరడంతో పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులు కొతకు గురవడంతో పంట చేలు నీట మునిగాయి. పొలాల్లో ఇటక మేటలు వేశాయి. జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రాజెక్టులు, వాగులు, ఏరులు నిండంతో గ్రామాల్లోకి వరద చేరగా జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఇతర గ్రామాలు, పట్టణాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో కరెంట్ సరఫరా నిలిచిపోయింది. గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు వర్షానికి తడిసి నేలమట్టం అయ్యాయి. జిల్లా కేంద్రంలో రహదారులు నీట మునగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పట్టణంలోని డ్రైనేజీలు నిండడంతో పలు కాలనీలు మునిగిపోయాయి. ఏరియా దవాఖాన సమీపంలోని అండర్ బ్రిడ్జ్‌లో వరద చేరింది. వీఎస్ లక్ష్మీపురానికి చెందిన ఐలబోయిన కమలాకర్ కోళ్ల ఫామ్ నీటి ఉధృతికి కూలిపోయింది. బంధం చెరువు, నిజాం చెరువులకు మత్తడి పడింది. మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో జమాండ్లపల్లి వైపు రాకపోకలు బంద్ అయ్యాయి. ఆర్టీసీ బస్సులను డిపోలోనే నిలిపివేశారు. ప్రయాణికులు వరదలో చిక్కుకోగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ అండగా నిలిచారు. భోజన వసతి కల్పించారు. అనంతరం మోటమర్రి నుంచి నల్లగొండ మీదగా సికింద్రాబాద్‌కు రైళ్లను పంపించారు. కురవి మండలంలో రెండు కాలనీల్లోని ఇండ్లలోకి భారీగా నీరు చేరడంతో సుమారు 50 కుటుంబాలు రాత్రి నుంచి బిక్కుబిక్కుమన్నాయి. డోర్నకల్ మండలంలో మున్నేరు వాగు, ముల్కలపల్లిలో ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో జేసీబీలు, వాహనాలు నీటిలో ఉండి పోయాయి. గార్ల మండలంలో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. గంగారం మండలంలోని కోమట్లగూడేనికి చెందిన పిడబోయిన

డోర్నకల్: ఉధృతంగా ప్రవహిస్తున్న మున్నేరు వాగు

బాలమ్మ పెంకుటిల్లు కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. నెల్లికుదురు మండలంలోని రావిరాల గ్రామం జలదిగ్బంధలో చిక్కుకున్నది. ఎస్సీ కాలనీలోని ఇండ్లలోకి అర్ధరాత్రి వరద చేరడంతో తాళ్లపల్లి సాగర్, తిప్ప సమ్మయ్య, శ్రీరాం వెంకన్న, కోరుకొప్పుల నరేశ్ నాలుగు కుటుంబాలు డాబా పైకి ఎక్కి ప్రాణాలు అరిచేతి లో పెట్టుకొని తెల్లవార్లు కూర్చున్నారు. నీటి ప్రవాహ ఉధృతికి 19 గొర్లు మృతి చెందగా, 36 గొర్లు కొట్టుకుపోయా యి. 20 నుంచి 30 ఇండ్ల గోడలు కూలి, పైకప్పులు లేచిపోడంతో పాక్షికంగా దెబ్బతిన్నాయి. మండల వ్యాప్తంగా 1,755 ఎకరాల వరి, 313 పత్తి పంటలు నీటి మునిగిందని ప్రాథమికంగా అంచన వేసినట్లు ఏవో షేక్ యాస్మిన్ తెలిపారు. తొర్రూరు నుంచి 12 మంది ప్రయాణికులతో వెళ్తున్న బస్సు శనివారం రాత్రి రావిరాల బస్‌స్టేజీ వద్ద నిలిచిపోయింది. భారీ వర్షంతో పాటు రోడ్డుపై నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో రాత్రంత ప్రయాణికుల బస్సులోనే ఉండిపోయారు. తెల్లారేసరికి నీటి ఉధృతి మరింత పెరగడంతో ఎస్సై చిర్ర రమేశ్ బాబు జేసీబీ సహాయంలో వారిని బయటకు తీసుకొచ్చారు. అందులో 8 మంది వివిధ వాహనాల్లో వెళ్లిపోయారు. ఆలేరు గ్రామానికి చెందిన శ్రీరాంశెట్టి రమ, రాజేశ్వరి, ముద్దసాని ఆశోక, రజిత, అంజి రాకపోకలు నిలిచిపోవడంతో పోలీస్టేషన్‌లో ఉండిపోయారు. మేచరాజుపల్లిలో గొడుగు లచ్చమ్మ ఇళ్లు కూలిపోగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు. నర్సింహులపేట-మానుకోట వెళ్లే కౌసల్యదేవిపల్లి ఆకేరువాగు బిడ్జి పైనుంచి పొంగి ప్రవహిస్తున్నది. రామన్నగూడెం గణేశ్ చెరువు కట్ట తెగడం, నర్సింహులపేట పెద్ద చెరువు మత్తడితో మండల కేంద్రానికి రాకపోకలు నిలిచిపోయాయి. కొమ్ములవంచకు చెందిన చీకటి రమేశ్ బైక్, రూ. 25 వేల నగదు, సెల్‌ఫోన్, పత్రాలు కొట్టుకుపోయాయి. పడమటిగూడెంలో హెచ్ సోమక్క, జగ్గతండాలో భూక్యా వీరు మండల కేంద్రంలో గడ్డి యాకయ్య ఇండ్లు కూలడంతో తహసీలార్ పరిశీలించారు. భూక్యా నాగు, బాల, గుగులోత్ రవి దుక్కిటెద్దులు వాగులో కొట్టుకపోయాయి, ఫకీరతండాకు చెందిన గుగులోత్ నాగు గేదె మృతి చెందింది. మండల వ్యాప్తంగా 20 విద్యుత్ స్తంభాలు విరిగినట్లు ఏఈ పాండు తెలిపాడు. దంతాలపల్లి మండలంలోని పాలేరు వాగు ఉధృత్తంగా ప్రవహిస్తుండడంతో దంతాలపల్లి-పెద్దముప్పారం గ్రామాల మధ్య, కుమ్మరికుంట్ల పెద్ద చేరువు వత్తడి పోస్తుండడంతో కుమ్మరి కుంట్ల-రేపోణి గ్రామా ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కేసముద్రం విలేజి దామెర చెరువు మత్తడి పోసింది. ఇంటికన్నే పెద్ద చెరువు నుంచి మత్తడి నీరు భారీగా రావడంతో రైల్వే ట్రాక్ కోతకు గురైంది. 418 బై 1 వరకు ఉన్న మోరీ, ట్రాక్ కింద కంకర కొట్టుకపోయింది. 417 నుంచి 420 వరకు అక్కడక్కడ 3 కిలో మీటర్ల మేర రైల్వేట్రాక్ కింద కంకర, మట్టి స్వల్పంగా కొట్టుకుపోవడంతో బుగ ఏర్పడి పట్టాలు తెగిపోయాయి. దీంతో కేసముద్రం రైల్వే స్టేషన్‌లోదానాపూర్-బెంగళూర్ వెళ్లే సంఘమిత్ర, బెంగళూర్ -దానాపూర్ వెళ్లే సంఘమిత్ర రైల్లు నిలిచిపోయాయి. రైల్వే సిబ్బంది ఖాజీపేట నుంచి గూడ్స్ రైలులో ఇసుక బస్తాలను తీసుకొచ్చి మరమ్మతులు చేస్తున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు పడగా, కేసముద్రం వాసులు వారికి తాగునీరు, ఆహారం, బిస్కెట్స్, భోజనం అందించి మానవత్వం చాటుకున్నారు. వరంగల్ నుంచి సుమారు 30కి పైగా బస్సులను రప్పించి అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై మురళీధర్‌రాజు ప్రయాణికులను బస్సుల్లో స్వస్థలాలకు పంపించారు. నెల్లికుదురుకు చెందిన గర్భిణి కేసముద్రం రాగా పురిటినొప్పులు రావడంతో పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ విద్యుత్ సరఫరా లేకపోవడంతో 108 వాహనంలో వరంగల్‌కు తీసుకెళ్లారు. గూడూరు ఎస్సీకాలనీలో పూరిగుడిసె కూలింది. బొల్లేపల్లిలో కోరె తిరుపతమ్మ పిడుగుపాటుకు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రాజన్‌పల్లి గ్రామంలో పిడుగుపాటుకు కాడెద్దు మృతి చెందినట్లు రైతులు తెలిపారు. పెద్దవంగర మండలంలోని వలిగొండ-తోరూరు ప్రధాన రహదారిపై రోడ్డు దిగిపోవడంతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పరిస్థితిని పరిశీలించారు. ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే తక్షణ చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ప్రజలు, మత్స్యకారులు వ్యవసాయ అధికారులు

గార్ల: రైల్వే బ్రిడ్జి తాకుతూ ప్రవహిస్తున్న ఏరు వరద

జాగ్రత్తలు పాటించాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ముంపు ప్రాంతాల్లోని బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేర్చేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొత్తగూడ, గంగారం మండలాల్లోని 36 జీపీల్లో రాకపోకలు నిలిచిపోయాయి. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ఆదివారం సాయంత్రం చిన్నగూడూరు ఆకేరు బ్రిడ్జివద్ద ఉద్ధృతి, కోతకు గురైన ఉగ్గంపల్లి, చిన్నగూడూరు రోడ్డును పరిశీలించారు. ప్రభుత్వం ఇప్పటికైనా త్వరితగతిన చర్యలు చేపట్టి ప్రజలను ఆదుకోవాలన్నారు. మరిపెడ మండలంలోని సీతారాంతండావాసులు ప్రాణాలను అరిచేతులో పెట్టుకొని బంధువులకు సమాచారం అందించారు. సీరోలు పోలీసులు, రెస్క్యూటీంతో కలిసి ఎస్సై నగేశ్ బురదలో వెళ్లి తాళ్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. బాధితుల్లో వృద్ధురాలు నడవలేని స్థితిలో ఉండగా, జోలె కట్టి సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో

- జిల్లాలో ఎడతెరిపి లేని వాన
- తెగిన చెరువు కట్టలు, కుంటలు
- ఇండ్లలోకి చేరిన వరద నీరు
- ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- స్తంభించిన జనజీవనం
- రైల్వే స్టేషన్లలోకి చేరిన వరద.. కొట్టుకుపోయిన ట్రాక్‌లు
- నీటి మునిగిన పంటలు.. నేలమట్టమైన శిథిలావస్థలోని ఇండ్లు
- జలదిగ్బంధంలో రావిరాల గ్రామం..
- రాత్రంతా బిక్కుబిక్కుమంటూ డాబాపై 4 కుటుంబాలు..

కొత్తగూడ: బక్కచింతలపల్లిలో దెబ్బతిన్న మక్కజొన్న పంట

బయ్యారం: ఇల్లందు- మహబూబాబాద్ హైవేపై వరద పారడంతో నిలిచిపోయిన రాకపోకలు

కొత్తగూడ: రామన్నగూడెంలో పెద్దచెరువు గండిపడి వృథాగా పోతున్న నీరు

గూడూరు: బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న పాకాల వాగు

ఎస్సై నగేశ్‌ను సిటిజన్లు, ఉన్నతాధికారులు అభినందించారు. కొత్తగూడ సమీపంలోని గుంజేడుతోగు వాగు దాటుతుండగా వరద తాకిడికి సుంచ శివ కొట్టుకుపోతుండగా తహసీల్దార్ సిబ్బంది కాపాడారు. తొర్రూరు మండలంలోని 56 చెరువులు, కుంటలు మత్తళ్లు పోస్తున్నాయి. రాకపోకలు స్తంభించాయి. మాటేడు శివారులో రైతు టీ సారేశ్వర్‌రావు సాగుచేసిన 20 ఎకరాల్లో బొప్పాయి తోట 90 శాతానికిపైగా ధ్వంసమైందని, రూ. 20లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్పా బయటకు రావద్దని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి సూచించారు. ఆదివారం ఉదయం నుంచి జోరు వానలో అధికారులతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించి సూచనలు చేశారు. వెంకటాపురంలో వరద నీటిలో గల్లంతైన నర్సయ్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాటేడు పెద్ద చెరువు కట్ట పరిస్థితి పరిశీలించి ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. బొత్తలతండా వద్ద నీటి ఉధృతిని పరిశీలించారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. రైల్వే శాఖకు చెందిన సీనియర్ సెక్షన్ ఇంజినీర్ రాజమౌళి శనివారం రాత్రి 8 గంటల నుంచి 60 మంది సిబ్బందితో రైల్వేట్రాక్ మధ్యలో ఉన్న కాజ్‌వే, మోరీల వద్ద కాపలా ఉంచడంతో ముందస్తుగా ప్రమాదం జరగకుండా కాపాడగలిగారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన ఇంజినీర్ రాజమౌళిని రైల్వే ఉన్నతాధికారులు అభినందించారు.కొత్తగూడ మండలంలో 16.8 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. గంగారంలో 6.7.2సె.మీ, బయ్యారంలో 18.1సె.మీ, గార్లలో 16.9సె.మీ, డోర్నకల్‌లో 26.5సె.మీ, కురవిలో 36.7సె.మీ, మానుకోటలో 37.7సె.మీ, గూడూరులో 27.5సె.మీ, కేసముద్రంలో 37.4సె.మీ, నెల్లికుదురులో 46.1సె.మీ, నర్సింహులపేటలో 40.7సె.మీ, చిన్నగూడూరులో 45.1సె.మీ, మరిపెడలో 37.5సె.మీ, దంతాలపల్లిలో 32.4సె.మీ, తొర్రూరులో 26.9సె.మీ, పెద్దవంగరలో 24.9 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

కేసముద్రం: ఉధృతంగా ప్రవహిస్తున్న వట్టి వాగు

కేసముద్రం: భోజనం కోసం క్యూలో ఉన్న ప్రయాణికులు

కురవి: నీటమునిగిన మండల కేంద్రలోని బస్టాండ్

కురవి: పెద్దచెరువు వద్ద కొట్టుకుపోయిన రహదారి

గంగారం: కాటినగరం-కోమట్లగూడెం మధ్య బ్రిడ్జిపై నుంచి ప్రవహిస్తున్న వరద, పరిశీలిస్తున్న అధికారులు

మానుకోట: నిండిన రైల్వే అండర్ బిడ్జి

మహబూబాబాద్ రూరల్: అయోధ్య గ్రామంలో తెగిన పెద్దచెరువు కుంట నుంచి వృథాగా పోతున్న నీరు

తొర్రూరు: మాటేడు శివారులో దెబ్బతిన బొప్పాయి తోట

చిన్నగూడూరు: ఉధృతంగా ప్రవహిస్తున్న జిన్నెల వాగు

పెద్దవంగర: వలిగొండ-తొర్రూరు ప్రధాన రహదారి తెగిపోవడంతో పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

దంతాలపల్లి: పెద్దముప్పారం వద్ద బ్రిడ్జి పైనుంచి ప్రవహిస్తున్న పాలేరు వాగు, నిలిచిపోయిన రాకపోకలు

నర్సింహులపేట: కౌసల్యదేవిపల్లి బిడ్జి వద్ద కొట్టుకుపోయిన రోడ్డు

నర్సింహులపేట: కూలిన ఇల్లు

నెల్లికుదురు: రావిరాల రోడ్డుపై నుంచి ప్రవహిస్తున్న వరద

మానుకోటలోని శనిగపురం రోడ్డుపై ప్రవహిస్తున్న పెద్ద చెరువు వరద

నెల్లికుదురు: ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరువాగు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

BUSINESS OFFER

★చాలా పెద్ద చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం. అతి తక్కువ పెట్టుబడితో ప్రతి నెల అత్యధికంగా సంపాదించుకునే సువర్ణావకాశం. సంప్ర: సెల్: 9502940056.
NTW-326315

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565